జంతువులు, పక్షులు - శాస్త్రీయనామాలు

కొన్ని ముఖ్యమైన జంతువులు, పక్షులు వాటి శాస్త్రీయ నామాలు

1) **పులి:** పాంథేరా టైగ్రిస్ (భారత జాతీయ జంతువు)
2) **సింహం:** పాంథేరాలియో
   పులికి ముందు భారత జాతీయ జంతువు. సింహాల్ని సంరక్షిస్తున్న నేషనల్ పార్క్ 'గిర్' గుజరాత్‌లో ఉంది. ప్రపంచం మొత్తం మీద సింహాలు ఆఫ్రికా ఖండం, భారత్‌లో మాత్రమే కనిపిస్తాయి.
3) **క్రిష్ణజింక:** ఆక్సిస్ ఫిమిలియారిస్ (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జంతువు)
4) **నెమలి:** భారత జాతీయ పక్షి పావో క్రిస్టేటస్
5) **పాలపిట్ట:** కొరాషియస్ బెంగాలెన్సిస్ పాలపిట్ట. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పక్షి.
6) **డో-డో:** మారిషస్ దేశజాతీయ పక్షి. అంతరించిపోయింది. ఈ పక్షిని 'పాసింజర్ బర్డ్' లేదా 'ఇడియట్ బర్డ్' అని అంటారు.
7) **ఆర్కిటిక్ టెర్న్:** అతి ఎక్కువ దూరం వలసపోయే పక్షి
8) **జపనీస్ స్విఫ్ట్:** అతివేగంగా ఎగిరే పక్షి
9) **రాఫ్లీషియా:** అతిపెద్ద పుష్పాన్ని కలిగిన మొక్క

మనం వాడే మందులు (డ్రగ్స్)

1) **అనాల్జెసిక్ మందులు:** ఇవి నొప్పి నుంచి విముక్తి కలిగిస్తాయి.
   ఉదా: ఆస్పిరిన్ (ఎసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్)
2) **ఆంటి పైరెటిక్ మందులు:** జ్వరం వస్తే పెరిగిన శరీర ఉష్ణోగ్రతను సాధారణ స్థాయికి తగ్గించే మందులు.
   ఉదా: పారసిటమాల్ (ఎసిటమైనోఫిన్)
3) **హిప్నోటిక్స్:** దురదలు, నొప్పి వల్ల నిద్రలేమి ఉన్నప్పుడు నిద్రను ప్రేరేపించే మందులు
4) **సెడెటివ్స్:** ఒత్తిడిని తగ్గించి విశ్రాంతి భావన కలిగిస్తాయి.
5) **ట్రాంక్విలైజర్‌లు:** వ్యక్తిలో వ్యాకులత (anxiety), ఒత్తిడిని తగ్గిస్తాయి. ఉదా: డయజోఫామ్
6) **ఆంటి బాక్టీరియల్ మందులు:** బాక్టీరియాలను చంపుతాయి. ఉదా: సల్ఫా మందులు, ఆంటిబయాటిక్ మందులు
7) **ఆంటిబయాటిక్ మందులు:** సూక్ష్మజీవుల నుంచి ఉత్పత్తి అయి తిరిగి సూక్ష్మజీవుల్ని చంపే మందులు. ఆంటిబయాటిక్ మందులు ఎక్కువగా బాక్టీరియాల నుంచి తయారుచేస్తారు. వీటిని బాక్టీరియల్ వ్యాధులకు మందులుగా వాడతారు.

కొన్ని ముఖ్యమైన వృక్షాలు

1) **టేకు చెట్టు:** దీని శాస్త్రీయ నామం 'టెక్టోనా గ్రాండిస్' నాణ్యమైన కట్టడాలలో ఈ కలప ఉపయోగిస్తారు.
2) **ఎర్ర చందనం:** (టీరోకార్పస్ సాంటలీనస్)
   దీని కలప చాలా విలువైనది. భారత్ నుంచి చైనా, జపాన్‌లకు ఎక్కువగా 'అక్రమ రవాణా' జరుగుతోంది.
3) **గంధం చెట్టు:** (సాంటాలం అల్బం)

కొన్ని మొక్కలు, ఉపయోగపడే భాగాలు

1) లవంగాలు (cloves) : పుష్పం మొగ్గ
2) మిరియాలు : పూర్తి ఫలం
3) దాల్చినచెక్క : బెరడు
4) యాలకులు : విత్తనాలు (సీడ్స్)
5) అల్లం : భూగర్భకాండం (రైజోమ్)
6) పసుపు : భూగర్భకాండం (రైజోమ్)
7) బంగాళదుంప : భూగర్భకాండం
8) కారట్ : వేరు
9) బీట్‌రూట్ : వేరు
10) ముల్లంగి (రాడిష్) : వేరు
11) చిలగడదుంప : వేరు
12) దనియాలు : ఫలం
13) కుంకుమపువ్వు

గత గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షల్లో ఫలాల గురించి ప్రశ్నలు అడిగారు. కొన్ని ఉదాహరణలు.

1) **అరటి (మ్యూసా పారడైసికా):** ఇది ప్రకృతిలో లభ్యమయ్యే 'అనిశేకఫలం'. అరటిలో మనకు కనిపించే కాండం నిజమైన కాండం కాదు. దానిని మిద్యాకాండం అంటారు. అరటి నిజమైన కాండం భూమిలో ఉంటుంది. బయటకు కనిపించే కాండం పత్రాపీఠాల వల్ల ఏర్పడుతుంది.
2) **మామిడి (మాంజిఫెరా ఇండికా):** మామిడి పండ్లలో విటమిన్-ఎ పుష్కలంగా లభ్యమవుతుంది. దీనిని Pride Fruit of India అంటారు. మామిడిలో విటమిన్-సి కూడా లభ్యమవుతుంది.
3) **ద్రాక్ష (విటిస్ వినిఫెరా):** వీటిలో ఐరన్ బాగా లభ్యమవుతుంది.
4) **ఆపిల్ (మాలస్ ప్యుమిలో):** దీనిలో మనం తినే భాగం నిజమైన ఫలం కాదు. ఇది అన్నతఫలం.
5) **దానిమ్మ (ప్యూనికా గ్రానేటం):** దీనిలో రైబోఫ్లావిన్ లభ్యమవుతుంది.
6) **బొప్పాయి (కారికా పపయా):** విటమిన్-ఎ పుష్కలంగా లభ్యమవుతుంది.
7) **పైనాపిల్ (అనోనా కోమోసస్):** విటమిన్-ఎ, సి లభ్యమవుతాయి.

మానవ శరీరంలోని కొన్ని ముఖ్యమైన అవయవాలు – ప్రత్యేక లక్షణాలు

నాడీవ్యవస్థ: మొత్తం శరీరం బరువులో మెదడు బరువు 2 శాతం.

- మన శరీరంలో మొత్తం ఆక్సిజన్‌లో 20 శాతం ఆక్సిజన్‌ను మెదడు వినియోగించుకుంటుంది.
- సాధారణంగా మానవునిలో మెదడు బరువు 1350 గ్రా.
- మన శరీరంలో ఎక్కువ శక్తిని వినియోగించుకునే అవయవం మెదడు.
- మెదడులో గల హైపోథలామస్ అనే భాగం శరీర ఉష్ణోగ్రతను నియంత్రిస్తుంది. ఇది దాహానికి కేంద్రం.
- శ్వాసక్రియ, గుండె పనితీరు, దగ్గడం, తుమ్మడం మొదలైన క్రియలు మెదడులోని మజ్జాముఖం ఆధీనంలో ఉంటాయి.
- మెదడులో గల ఖాళీ ప్రదేశాలు (కోష్టకాలు)లో మస్తిష్కమేరూ ద్రవం ఉంటుంది.
- పోలియో వ్యాధి వల్ల చాలకనాడులు దెబ్బ తింటాయి.
- అనెస్తేషియా ఇస్తే జ్ఞాననాడులు పని చేయవు. కాబట్టి వ్యక్తికి నొప్పి తెలియదు.
- శరీరంలోని అతి పొడవైన కణం – నాడీకణం
- శరీరంలో విభజన చెందలేని లేదా కొత్త కణాలను ఏర్పరచలేని కణాలు–

  1) నాడీకణాలు 2) కండర కణాలు

విసర్జక వ్యవస్థ : మానవుడి మూత్రంలో

- నీరు
- యూరియా
- క్రియాటినిన్
- లవణాలు ఉంటాయి.
- మూత్రానికి ఆమ్ల లక్షణం ఉంటుంది.
- మూత్రపిండం ఒక్కొక్కటి 150గ్రా. బరువుఉంటుంది.
- ADH (ఆంటి డై యూరిక్ హార్మోన్)లోపం వల్ల అతిమూత్ర వ్యాధి (డయాబిటీస్, ఇన్సిపిడస్) కలుగుతుంది.
- ADH పిట్యుటరీ గ్రంథి నుంచి విడుదల అవుతుంది
- మూత్రం ద్వారా గ్లూకోజ్ బయటకు రావడాన్ని గ్లూకోసూరియా అంటారు. ఈ లక్షణం డయాబిటీస్ మిల్లిటస్ లేదా షుగర్ వ్యాధిగ్రస్తులలో కనిపిస్తుంది.
- ఇన్సులిన్ లోపం వల్ల డయాబిటీస్ మిల్లిటస్ వ్యాధి కలుగుతుంది

కాలేయం: శరీరంలోని అతి మొండి అవయవం.

- శరీరంలోని అతిపెద్ద గ్రంథి. దీనిలో పునరుత్పత్తి శక్తి ఎక్కువ. దీన్ని శరీరంలో ఒక రసాయన పరిశ్రమగా పిలుస్తారు.
- కాలేయానికి వైరస్ వల్ల హెపటైటీస్ వ్యాధి వస్తుంది
- కాలేయానికి ఆల్కహాల్ ప్రభావం వల్ల సిర్రోసిస్ వ్యాధి వస్తుంది
- పిత్తాశయంలో కొలెస్ట్రాల్ స్ఫటికాలు ఏర్పడటం వల్ల పచ్చకామెర్లు వ్యాధి కలుగుతుంది.